

## కబడ్డీ విజేత బొల్లారం జట్టు

2


# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం । 2 । సెప్టెంబరు । 2025 । పేజీలు 5




## దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

3

# నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలి

అధికారులతో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

4



## పల్లెల్లోకి మద్యం తరలింపు

3

## బీజేపీ గెలుపునకు కార్యకర్తలు పనిచేయాలి

3

జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్ మోహన్ రెడ్డి

## ప్రజలకు దశమి శుభాకాంక్షలు

4





## రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగు

3



# కచేరి వద్ద జాతీయ పతాకావిష్కరణ నేడు



రాజంపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల కేంద్రంలో జాతీయ పతాక ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రతి సంవత్సరం విజయదశమి పండగ రోజున కచేరి వద్ద జాతీయ పతాకం ఎగురవేయడం రాజంపేట ప్రత్యేక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాసం రాంరెడ్డి, సాయిబాబా పటేల్, ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 60 ఫీట్ల ఎత్తులో ఎగిరే జెండా రాజంపేట కచేరి వద్ద 60 ఫీట్లు ఎత్తుతో ఎగిరే జాతీయ పతాకం కేవలం ఒక వస్త్రం కాదు, ప్రజల గౌరవం, స్వాతంత్ర్య పోరాట చరిత్ర, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. చరిత్రలో ప్రత్యేక స్థానం ప్రాచీన కాలం నుంచే రాజంపేట ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక, రాజకీయ పరంగా ప్రత్యేక ప్రాధాన్యం కలిగివుంది. పాపన్నపేట సమస్థాన కాలం నాటి కోటలు, గుడులు, సాంస్కృతిక వేదికలు దీనికి నిదర్శనం. స్వాతంత్ర్యోద్యమ సమయంలో గాంధీ, బోస్, భగత్ సింగ్ సిద్ధాంతాలు ఈ ప్రాంత యువతను ప్రభావితం చేశాయి. సామాజిక ఏకతా ప్రతీక హిందువులు, ముస్లింలు కలిసి పండుగలు జరుపుకునే రాజంపేటలో జెండా సామాజిక ఏకతా ప్రతీకగా నిలుస్తోంది. గ్రామ ప్రజలు మాట్లాడుతూ %-% “ఇప్పటికే అనేక సంవత్సరాలుగా విజయదశమి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఆనవాయితీగా నిర్వహిస్తున్నాము. ప్రతి సంవత్సరం కొత్త ఉత్సాహంతో ఈ వేడుకను కొనసాగిస్తాము” అని తెలిపారు.



## ఊరేగింపుగా పద సంచలనం

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)
బీర్కూరు మండలంలోని బరంగి ఏడికి గ్రామంలో సుమారు 116 మంది సభ్యులు గణ వేష ధారణలో గ్రామంలో ఊరేగింపుగా పద సంచలనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనవాసి కల్యాణ్ దక్షిణ మధ్య సంఘటన మంతి శివ రామ కృష్ణ విచ్చేశారు మరియు వారు తమ అమూల్య సందేశాన్ని భారత దేశ ఐక్యత గురించి మరియు సంఘం ఆవిర్భావం జరిగిన క్రమము గురించి వివరించారు... సంఘం 1925 వ సంవత్సరం లో స్థాపించబడింది. నేటికి విజయ వంతంగా 100 సంవత్సరములు పూర్తి అయినవని తెలిపినారు.. ప్రతి కుటుంబం సంఘం నిర్దేశించిన పంచ పరివర్తన నియమాలని అనుసరించాలని తెలిపినారు.. భారత దేశ కుటుంబ వ్యవస్థ ఐక్యత, ప్లాస్టిక్ రహిత పర్యావరణం,తీర్థ యాత్రలు సందర్శన,స్వదేశీ వస్తువులు వినియోగం, కుల రహిత సమాజ నిర్మాణం మరియు అఖండ భారత నిర్మాణం జరగాలని తెలిపారు... దేశ విపత్కర సమయాలలో సంఘం పోషించిన పాత్రను మరియు సేవా కార్యక్రమాలు జరిగిన తీరు వివరించారు..సంఘం చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం నేటి ఉదయం వంద రూపాయల నాణెం విడుదల చేయడం జరిగిందని తెలిపారు.రేపు నాగపూర్ నందు ఉదయం 7:40 గంటలకు సారంగ్చలక్ మోహన్ భగవత్ జీ ప్రసంగం ఉంటుందని దీనిని అందరూ వీక్షించాలని తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు గంగాధర్ , కులకర్ణి గణేశ్ రావు పంతులు మరియు గ్రామ ప్రజలు, తదితరులు మహిళలు,యువకులు పాల్గొన్నారు...



## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)
బీర్కూరు మండలంలోనీ సాంబాపూర్ గ్రామపంచాయతీ ఐకెపి ఆధ్వర్యంలో బైరాపూర్( నాగపూర్ శివారు) కిష్టాపూర్ మరియు తిమ్మాపూర్ గ్రామ సంఘాల ద్వారా కనీస మద్దతు ధర కు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీర్కూర్ తాసిల్దార్ భుజంగరావు ఐకెపి ఎపిఎం శిరీష మండల సమైక్య సిబ్బంది గ్రామ సంఘాల అధ్యక్షురాలు గ్రామ సంఘం సిబ్బంది రైతులు భూమారెడ్డి, శివ, గంగవ్వ, సౌజన్య, మేకల సౌమ్య, కమలా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి
ఇస్రోజీవాడి గ్రామంలో హిందువహిని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయినట్లు అధ్యక్షులు చెన్నల అనిల్ రెడ్డి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా కళాకారులచే ఆటపాట డ్రామాలు కార్యక్రమాలు, టపాసుల ప్రదర్శన, అనంతరం రావణ దహనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో హిందువహిని కమిటీ సభ్యులు విశ్వం మహిపాల్ శ్రీకాంత్ మహిపాల్ లోకోటి ప్రశాంత్ రవివర్మ ప్రణీత్ మల్లేష్ రాజు స్వామి రవి సభ్యులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నాగిరెడ్డిపేట్,అక్టోబర్01(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కోసం గోపాల్ పెట్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఏపీఎం రాంనారాయణ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర రూ .2389,సాధారణ రకము రూ.2369 నిర్ణయించినట్లు తెలిపారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత,సీసీలు,వీఓఏ,వీఓ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ విజేత బొల్లారం జట్టు

నాగిరెడ్డిపేట్,అక్టోబర్01(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం గ్రామంలో యూత్ కబడ్డీ పోటీలను గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు.దేవీ నవరాత్రుల సందర్భంగా పాఠశాలకు సెలవు దినం కావడంతో బొల్లారం గ్రామంలో మంగళ,బుధవారాలలో యువకులతో కబడ్డీ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో పాల్గొనేందుకు 45 జట్టులు రాగా బొల్లారం గ్రామ యువకులు ప్రథమ బహుమతి,ద్వితీయ బహుమతి గుడి వెనక తాండ యువకులు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రథమ బహుమతి గ్రామానికి చెందిన కల్లంపేట సాయిలు రూ.20 వేల నగదును,ద్వితీయ బహుమతి ప్రభు గౌడ్ రూ.10వేల రూపాయలను అందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సుకుమార్,నరేష్ రెడ్డి, సంతోష్, రాజు, నిర్వాహకులు ఆర్ల బాబు,బెస్త కుమార్,శెట్టి బాబు, నీలకంఠ, విఠల్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

ఎల్లారెడ్డి అక్టోబర్-1(ప్రజా జ్యోతి)
విజయ దశమి ( దసరా ) పర్వదినం సందర్భంగా ఎల్లారెడ్డి మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా శు భాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని.. ప్రజల జీవితంలో దసరాను మించిన పండుగ లేదు. దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందని ఈ పర్వదినాన్ని ప్రజలందురు సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు... “ చెడు ఎంత శక్తివంతంగా కనిపిస్తున్నప్పటికీ మంచితనమే చివరికి విజయం సాధిస్తుంది ఇదే దసరా మనకి గుర్తుచేస్తుందన్నారు. “ చెడు మీద మంచి విజయం సాధించే రోజు విజయదశమి అని పాలపిట్టను చూస్తే శుభం కలిగినట్టే ప్రజలకు శు భం కలగాలని. అమ్మవారి అశీసులు, ప్రజల దీవెన ఎల్లపుడు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుపై ఉండాలని ఈ దసరా పండుగ ప్రజలందరికి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ప్రతి మనిషికి మంచి మార్గంలో విజయాలు అందించాలని కోరుకున్నారు.

## వైభవంగా చండీయాగం

నాగిరెడ్డిపేట్,అక్టోబర్01(ప్రజాజ్యోతి):
శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం 10వ రోజు అమ్మవారు మహిషాసుర మర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఇందులో భాగంగా తాండూర్ గ్రామంలో బుధవారం చండీయాగము నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలతో కుంకుమార్చనను వైభవంగా నిర్వహించారు. గ్రామ పురోహితుడు అభిలాష్ శర్మ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం,ప్రజలంతా సుభిక్షంగా,పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలని అంగరంగ వైభవంగా చండీయాగమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.



# బీజేపీ గెలుపునకు కార్యకర్తలు పనిచేయాలి

**జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్ మోహన్ రెడ్డి**



నాగిరెడ్డిపేట్,అక్టోబర్01(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధం కావాలని జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్ మోహన్ రెడ్డి దిశా నిర్దేశం చేసారు.బుధవారం మండల కేంద్రంలోని రామాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని,మండలంలోని అన్ని ఎంపిటిసిలకు మరియు జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిల పనిచేయాలని సూచించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్నికైన ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డిని మండల భాజపా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.నా పై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు,కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి,మాజీ ఎంపీ బీబీ పాటిల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మడపు శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌గౌడ్,నాయకులు,కార్యకర్తలు నాయకులు ఉన్నారు.



## కోడ్‌తో రాజకీయ నేతల విగ్రహాలకు ముసుకు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 1 (ప్రజా జ్యోతి)
స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో వాల్ రైటింగ్ ఫ్లెక్సీలు, కోర్డింగులు, ఫోటోలను తొలగించాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశంతో శిలాఫలకాలు, రాజకీయ నాయకుల ఫోటోలకు మూసుకు వేస్తున్నారు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు రాజకీయ నాయకుల ఫోటోలు శిలాఫలకాలు కనిపించకూడదు మండలంలో పంది మడుగు మహేష్, రావుట్ల కిషన్, గడ్కోలు మగ్దుమ్, సిరికొండ వినీల్,పోతూన్నర్ అనిల్,జగదాంబ తాండ శ్రీధర్ మండలంలోని గ్రామాలలో పంచాయతీ సెక్రటరీల ఆధ్వర్యంలో గోడ రాతలను కనిపించకుండా సున్నం వేస్తున్నారు. అతికించిన గోడ పోస్టర్లను చించి వేస్తూ శుభ్రపరుస్తున్నారని ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి తెలిపారు.

## షబ్బీర్ ఆలీ పరామర్శ



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 1 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. బుధవారం నిజామాబాద్ నగరంలో అశోక టౌన్ షిప్ లోని ఎమ్మెల్యే నివాసం లో, ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి షబ్బీర్ ఆలీ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించారు. అనంతరం లక్ష్మీ నర్సమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి , ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే నిజామాబాద్ నూడా చైర్మన్ కేశ వేణు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. షబ్బీర్ ఆలీ వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వున్నారు.



## పల్లెల్లోకి మద్యం తరలింపు

అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆవేదన

రాజంపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల పరిధిలోని బసవన్నపల్లి, ఆర్గొండ, కొండాపూర్, గుండారం, ఎల్లారెడ్డిపల్లి, సిద్ధాపూర్, ఎల్లారెడ్డిపల్లి తండా గ్రామాల్లో గ్రామస్థులు మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధించిన విషయం తెలిసిందే. గ్రామ తీర్మానాల ప్రకారం మద్యం విక్రయిస్తే రూ.1 లక్ష జరిమానా, ఏడు చెప్పుల దెబ్బలు విధించనున్నట్లు, సమాచారం ఇచ్చిన వారికి రూ.20 వేల బహుమతి ఇస్తామని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ తీర్మానాలను లెక్కచేయకుండా ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బెల్ట్‌షాపు స్థాపించి బహిరంగంగానే మద్యం విక్రయిస్తున్నాడు. “మూడు పువ్వులు ఆరు కాయలు” అన్నట్లు సాగుతున్న ఈ అక్రమ వ్యాపారం నిషేధిత గ్రామాల యువతను మళ్లీ మద్యపు మత్తులోకి నెడుతోందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు మండిపడుతూ“మా గ్రామాల్లో మద్యం ఆపేశాం. కానీ పక్కనే ఉన్న ఎల్లారెడ్డిపల్లిలో ఇంత బహిరంగంగా విక్రయాలు జరిగితే ప్రయోజనం ఏముంది?” అని ప్రశ్నిస్తున్నారు. గుండారం గ్రామస్తులు హెచ్చరిస్తూ“ఇకపై అధికారులు చర్యలు తీసుకోకపోతే, మేమే స్వయంగా ఈ వ్యాపారాన్ని అడ్డుకుంటాం” అన్నారు. ఇక దసరా, గాంధీ జయంతి సందర్భంగా భారీగా మద్యం వాహనాల్లో గ్రామాలకు తరలిస్తున్నా, ఎక్సైజ్ శాఖ, పోలీసు అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. “అధికారులే ఎవరి ఇస్తున్నారు? లేక ఇలా వదిలేయమని ఎవరు చెబుతున్నారు?” అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికులు జిల్లా అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని, ఎల్లారెడ్డిపల్లిలో జరుగుతున్న అక్రమ మద్యం వ్యాపారాన్ని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా దసరా ఉత్సవం



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 1 (ప్రజా జ్యోతి)
సెవెంత్ బెటాలియంలో ఘనంగా దసరా ఉత్సవం. నిజామాబాద్ రూరల్ డిచ్పల్లి లోని సెవెంత్ బెటాలియన్ కార్యాలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయరీతిన ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆయుధ పూజ, వాహనాల పూజ భక్తి శ్రద్ధలతో చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శరత్‌కుమార్, సత్యనారాయణ, అలాగే ఆర్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొని పూజా కార్యక్రమాల్లో భాగమయ్యారు. అనంతరం సిబ్బంది అందరికీ ప్రసాదం పంపిణీ చేశారు.బెటాలియన్ ప్రాంగణం మొత్తం పూలతో అలంకరించగా, పండుగ ఉత్సాహాన్ని సంతరించుకుంది.



## దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయినట్లు చైర్మన్ అధ్యక్షుడు గోవర్ధన్ తెలిపారు ఉత్సవాలలో భాగంగా కళాకారులచే ఆటపాట కార్యక్రమాలు రంగురంగుల టపాసుల ప్రదర్శన అనంతరం రవణ దహనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి రమేష్ గౌడ్, శ్యాంప్రకాష్ నరేష్ రెడ్డి స్వామి నిస్సి ప్రవీణ్ పాల్గొన్నారు



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కామారెడ్డి రూరల్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి
ఒక్కేసి పువ్వేసి చందమామ పున్నమ్మ పున్నమ్మ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ భక్తి శ్రద్ధలతో మహిళల పాటలు ఆటలతో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో మహిళలు తీరక పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు పట్టణంలోని అన్ని వార్డులలో ప్రధాన వీధుల్లో మహిళలు బతుకమ్మ ఆటపాటలతో అలరించారు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పాట్లు చేశార

## వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం



గాంధారి, అక్టోబర్ 1 (ఆంధ్రజ్యోతి)
గాంధారి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రేణుక చౌహన్, పిఎసిఎస్ సీఈఓ, మార్కెట్ కమిటీ కార్యదర్శి, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.తహసీల్దార్ రేణుక చౌహన్ మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బరువులు కొలవడం నుంచి చెల్లింపులు జరపడం వరకు పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మార్కెట్ కమిటీ ప్రాంగణంలోనే కాకుండా పేట్ సంగం, మతుసంగం, గూర్జాల్ గ్రామాల్లోనూ వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. రైతులు సమయానికి ధాన్యం తరలిస్తే వెంటనే కొనుగోలు చేసి, ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు.రైతులు సకాలంలో ధాన్యం తేవాలని, తేమ శాతం నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని అధికారులు సూచించారు. రైతులకు ఎలాంటి అనుమానాలు ఉన్నా పి ఎ సి ఎస్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

# నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలి

## అధికారులతో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 01. (ప్రజాజ్యోతి) అదనపు కలెక్టర్ (రెవిన్యూ), అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సబ్ కలెక్టర్, ఆర్డిఓలు, పిడి డిఆర్డిఏ, జిల్లా నోడల్ అధికారులు, ఎంపీడీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలతో ఎంపిటిసి జడ్పిటిసి గ్రామ పంచాయతీ స్థానాలకు గుర్తించబడిన నామినేషన్స్ స్వీకరించే కేంద్రాలలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. వారికి సరఫరా చేయవలసిన ఫారంలు, ఓటర్ లిస్టు నామినేషన్ పత్రాలను సిద్ధం చేయాలని ఎంపీడీవోలు, సహాయ జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల సన్నాహాక సమావేశంను అధికారులతో కలిసి ఆయన నిర్వహించారు. అలాగే డిస్ట్రిబ్యూషన్/రిసెప్షన్ కేంద్రాలు/కౌంటింగ్ కేంద్రాలలో నిర్దిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. సంబంధిత రూట్ల యొక్క మ్యాపులను నిర్దిష్ట నమూనాలో ఆర్డీవో ఆమోదంతో పంపాలన్నారు.. బ్యాలెట్ బాక్స్ లను జిల్లా నుండి స్వీకరించుటకు రవాణా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి విధిగా పాటించాలన్నారు. సర్పంచ్ పోటీదారుడు తాహసిల్దారు వద్ద ఎంపిటీసీ, జడ్పిటిసి పోటీదారుడు ఆర్డిఓ వద్ద నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. ర్యాలీలు/సమావేశాలు/లౌడ్ స్పీకర్లు వినియోగమునకు సంబంధిత పోలీస్ శాఖ నుండి ఎన్ఓసి తీసుకొని తహసిల్దార్ కి సమర్పించాలన్నారు.. గ్రీవియన్స్ సెల్ నెంబర్ 9908712421 అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంపు, నీరు, విద్యుత్, ఇతర సౌకర్యాలు ఏర్పటు చేయాలన్నారు.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నిర్వహణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు మండల ఎలక్షన్ ప్లాను ఎంపీడీవోలు తయారు చేయాలన్నారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితులను ముందుగా వారికి తెలియపరచాలన్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

ఆర్మూర్ సెప్టెంబర్ 30( ప్రజాజ్యోతి)

ఆర్మూర్, జక్రాన్ పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు .తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయా లకు ప్రతిబింబంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగను బుధవారం గ్రామ మహిళా మణులు, యువతులు ,అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తంగేడు, గునుగు , పూలతోపాటు తిరొక్క పూలతో అందంగా పేర్చి బతుకమ్మను దుర్గామాత వద్ద పెట్టి మహిళలు అందరూ చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు ఆడుతూ చప్పట్లు వేస్తూ సంతోషంగా ఆడి పాడారు.అనంతరం బతుకమ్మను ఊరి చివరిన ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మణులు, యువతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్సవాలు శాంతియుతంగా జరపాలి

## ఎస్సై సందీప్



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్,1 దేవి నవరాత్రులలో సందర్భంగా గ్రామాలలో కొలువై ఉన్న దుర్గామాత ఉత్సవాలను యువకులు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై సందీప్ తెలిపారు.ఉత్సవాలలో భాగంగా డీజేలు వాడద్దని తెలిపారు డీజేలు వాడినట్లయితే వాహనాలను సీజ్ చేసి చేయడం జరుగుతుందని ఎస్ఎస్ సందీప్ తెలిపారు.దీనికి గ్రామస్తులు, యువకులు, భక్తులు,సహకరించాలని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విగాథం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.దుర్గ మాత ఉత్సవాలను శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో పండగలను నిర్వహించాలని కోరారు.యువకులు మద్యం సేవించి దుర్గామాత ఉత్సవాలలో పాల్గొనవద్దని తెలిపారు.

## శివపార్వతుల కల్యాణం

నిజామాబాదు రూరల్: అక్టోబర్, 1(ప్రజా జ్యోతి)

పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో, పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణ మహొూత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత,మహిళలు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో సన్నిధి చుట్టూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.ప్రధాన అర్చకుల చేతులమీదుగా వేద మంత్రోచ్చారణల మధ్య శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.యూత్ సభ్యులు ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై నిర్వహించిన ఈ కల్యాణం అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా పటేల్స్ యూత్ నాయకులు మాట్లాడుతూ...ప్రతి ఏటా గ్రామంలో ఈ కల్యాణం నిర్వహించడం ద్వారా యువతలో భక్తి భావన పెంపొందించడం, సాంప్రదాయాలను కాపాడుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని పేర్కొన్నారు. గ్రామమంతా వెలుగులతో ముస్తాబవగా, భజనలు, హరినామ సంకీర్తనలు కొనసాగి భక్తులను ఆహ్లాదపరిచాయి. చిన్నారులు, యువతులు శివపార్వతుల కీర్తనలు ఆలపించడంతో వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మారిపోయింది.





## ఒక్కరోజు ముందే జంబిపూజ

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 1(ప్రజా జ్యోతి)

ఒకరోజు ముందే దసరా జంబి పూజ. నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండల పరిధిలోని సరిపల్లి తండా, పెద్ద వాల్గోట్ గ్రామ ప్రజలు ముందస్తుగా దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ గుట్ట దేవాలయ ప్రధాన పూజారి గణపురం రమేష్ ఆధ్వర్యంలో జంబిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, శ్రీనివాస్ పంతులు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తలకట్ల సాగర్, డాక్టర్ ముత్యం, మాజీ సర్పంచ్ చందర్ నాయక్, బిజ్జు దత్తాత్రి, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయం పరిసరాల్లో భక్తి గీతాలు, హరినామ సంకీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామ ప్రజలు జంబిని ఒకరినొకరు అందించుకొని అలై బలై తీసుకొని దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఉత్సాహ సంతోషాల మధ్య కుటుంబం పిల్లాపాపలతో కలిసి విందును ఆరగించారు.





## మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 1

ఇందల్వాయి మండల కేంద్రానికి చెందిన పత్రిక మండల్ సీనియర్ నాయకులు పాశం చిన్న నర్సయ్య,ఎగ్జిక్యూటివ్ మేంబర్ జెగ్గ రాములు, దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.దసరా 2025, 3 శుభ యోగాలలో దసరా ఈ సంవత్సరం అక్టోబర్ 2న దసరా (విజయదశమి) జరుపుకుంటామన్నారు.సనాతన ధర్మంలో దసరా చాలా ముఖ్యమైన రోజుగా పరిగణించబడుతుందన్నారు.ప్రతి సంవత్సరం ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం,దశమి నాడు దసరా జరుపుకుంటమన్నారు.దసరా రోజున,దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడిని చంపిందన్నారు.దసరా రోజున శ్రీరాముడు లంకలోని రావణుడిని జయించాడనీ అందువల్ల చెడుపై మంచి విజయం సాధించడం వల్ల విజయదశమి నాడు రావణుణ్ణి దహనం చేసే సంప్రదాయం ఉందన్నారు.మండలంలోని మండలంలోని ప్రజలందరూ విజయదశమి సందర్భంగా పండగలు పురస్కరించుకొని ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో విజయదశమి పండగను జరుపుకోవాలని దుర్గ మాతకు పూజలు నిర్వహించి అమ్మవారిని కోరినట్లు తెలిపారు. విజయదశమి పండుగ కోత్త వెలుగులని నింపాలని తెలిపారు .

# ప్రజలకు దశమి శుభాకాంక్షలు

## నిజామాబాద్ సిపి సాయి చైతన్య

నిజామాబాద్ జిల్లా ప్రజలందరికి విజయ దశమి పండుగ సందర్భంగా నా తరపున, పోలీస్ శాఖ తరపున నిజామాబాద్ జిల్లా ప్రజలందరికీ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపిన నిజామాబాద్ సిపి పి. సాయి చైతన్య. దసరా పండగను దుష్ట శక్తుల పై విజయానికి సంకేతముగా జరుపుకునే ఈ వండుగను స్పూర్తిగా తీసుకొని ప్రజలందరు ఐకృత, సమగ్రతల కోసం కృషి చేయాలని, ఈ సంవత్సరకాలంతో వారి వారి కుటుంబ సభ్యులతో నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషములతో కాలం గడపాలని ఆయన అన్నారు.నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలలో శాంతి భద్రతలకు, మత విద్వాంసాలకు తావు ఇవ్వకుండా అందరు సహకరించాలని ఆయన అన్నారు.ఎల్లప్పుడు ప్రజలు పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా, సోదర స్వభావముతో మెలగాలని సిపి పి సాయి చైతన్య ప్రజలకు, పోలీసులకు సూచించారు



## మన్నవ హరిప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యుడు, సిపిఐ ఎం.ఎల్ రెడ్ స్టార్

## అక్టోబర్ 2 గాంధీ మహాత్ముని జయంతి

# అహింసా మూర్తికి నివాళి

రామారెడ్డి అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)
ఆధునిక మానవ జాతిని ప్రభావితం చేసిన వ్యక్తులలో గౌతమ బుద్ధుడు, జీసస్ క్రీస్తు, మహమ్మద్ ప్రవక్త, కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగిల్స్, లెనిన్, స్టాలిన్ ,మావో, మరియు భారత జాతిపిత మహాత్మా గాంధీ ప్రముఖులు.ప్రపంచాన్ని, మానవ సంబంధాలను వీరు ప్రభావితం చేసినంతగా మరెవ్వరూ ప్రభావితం చేయలేదంటే అతిశయోక్తి కాదు. భారతదేశం శాంతి అహింసలకు పుట్టినిల్లని దుఃఖ రహితమైనటువంటి మానవ సమాజాన్ని ఏర్పడటానికి గౌతమ బుద్ధుడు వర్ణ వర్గ రహిత భౌతిక సమాజాన్ని నిర్మించడానికి బౌద్ధమతం స్థాపించాడని , ఆ బౌద్ధమతం ప్రపంచ దేశాల్లో విస్తృతమైనటువంటి ప్రభావం కలిగి ఉన్నదనేది మనకు తెలిసిన విషయమే. సత్యం, శాంతి, అహింస, సహాయ నిరాకరణలతో ,సత్యాగ్రహమే ఆయుధంగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులను భారతదేశ నుంచి తరిమికొట్టటానికి పోరాడిన వాడు మహాత్మా గాంధీ . గాంధీ ప్రేరణకు గురి అయినటువంటి అనేకమంది నాయకులు ఆ తరువాత కమ్యూనిస్టు యోధులుగా మారారు.

1869 అక్టోబర్ రెండవ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని పోరు బందర్ లో కరమ్ చంద్ గాంధీ మరియు పుతిలి బాయి లకు జన్మించారు. ప్రాథమిక విద్యను పోరుబందర్ లో చదివిన గాంధీజీ, హైస్కూల్ విద్యను రాజ్ కోటలోను, కాలేజీ భావనగర్లో సామల్దాస్ కాలేజీలోనూ చదివి, న్యాయ శాస్త్రం అభ్యసించడానికి 1888 లో లండన్ వెళ్లి 1891లో భారతదేశానికి తిరిగి వచ్చారు. 1893వ సంవత్సరములో న్యాయవాద వృత్తిలో భాగంగా ఒక భారతీయ వ్యాపారవేత్త తరుపున దక్షిణాఫ్రికా వెళ్లారు. దక్షిణ ఆఫ్రికాలో భారతీయ సమాజం ఎదుర్కొంటున్న వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా 1894లోనేషనల్ ఇండియన్ కాంగ్రెస్ ను స్థాపించి సత్యాగ్రహాన్ని ఆయుధంగా ఎంచుకొని పోరాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశంలో1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడింది. మహాత్మా గాంధీ1915 లో మహాత్మా గాంధీ భారతదేశానికి తిరిగి వచ్చారు. నాటినుండి ఈ దేశాన్నుండి బ్రిటిష్ వాడు వెళ్లిపోయేంతవరకు ఆసేతు హిమాచలం భారతదేశమంతా గాంధీ రోజుకు 18 కిలోమీటర్ల చొప్పున కాలినడకన 79 వేల కిలోమీటర్లు ప్రయాణం చేశాడు. విభిన్న, కుల, మత, జాతులు, భాషలు సంస్కృతులు కలిగినటువంటి ఈ దేశాన్ని అధ్యయనం చేశాడు. సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని ప్రబోధించాడు. భారతదేశంలో ప్రధానమైనటువంటి హిందూ- ముస్లింల మధ్య సయోధ్యను కోరుకున్నాడు. అఖండ భారతం భారత పాకిస్థాన్గా చీలటాన్ని వ్యతిరేకించాడు. “ఈశ్వర్ అల్లా తేరే నామ్ సబ్కో సమ్మత్ దే భగవాన్” రాముడు -అల్లా ఇద్దరూ ఒక్కటే అని ప్రబోధించాడు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా అనేక పోరాట పద్ధతులు అనుసరించిన సత్యాగ్రహాన్ని అహింసను వదలలేదు. ఆయన సత్యాగ్రహము శాంతి అహింసల ద్వారా స్వాతంత్రాన్ని సాధించటానికి కార్యక్రమాన్ని రూపొందించాడు. కుల వృత్తులను గౌరవిస్తూ, అంటరానితనానికి వ్యతిరేకంగా దళితులకు దేవాలయ ప్రవేశం, రెండు బావుల వ్యతిరేక సిద్ధాంతాన్ని ప్రబోధించి



గాంధీని మొట్టమొదటిసారిగా విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ “మహాత్మా అని సంబోధించారు .జాతిపిత మహాత్మా గాంధీ గురించి” ఆల్బర్ట్ ఐన్ స్టీన్ వంటి ప్రపంచ ప్రముఖులు గాంధీజీని ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా అభివర్ణించారు. ఈ భూమండలం మీద రక్త మాంసాలతో ఇలాంటి వ్యక్తి మనుగడసాగించారంటే ముందు తరాలు నమ్మక లేకపోవచ్చు” అని అన్నారు.మహాత్ముడు కలలుగన్న లౌకికత్వం, శాంతి ,సౌఖ్యం ,ప్రేమ ,అహింసల భారతదేశం కోసం మనమంతా ఈ సందర్భంగా దీక్ష పూనాల్సిన అవసరం ఉన్నది. అదే మహాత్మునికి నివాళి.



పోరాడాడు. మహాత్మా గాంధీ ప్రభావంతో విదేశీ వస్తు బహిష్కరణ స్వదేశీ నినాదం ,దేశం మొత్తం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా మహెూద్యమం వచ్చింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో జరిగినటువంటి అనేక రౌండ్ టేబుల్ సమావేశాల్లో భారతదేశ మత ప్రాతిపదికన విభజనను వ్యతిరేకించాడు. మతసామరస్యాన్ని మహాత్ముడు కోరుకున్నాడు.ఎట్టికేలకు 1947 ఆగస్టు 15న ఇండియా పాకిస్తాన్లు గా అఖండ భారత దేశం రెండు భాగాలు అయింది. ఢిల్లీ ఎర్రకోట పైన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయగా, జాతిపిత మహాత్మా గాంధీ ఇండియా- పాకిస్తాన్ విభజనలలో జరిగినటువంటి అల్లర్లు హింసను వ్యతిరేకిస్తూ కలకత్తాలో నిరసనగా సత్యాగ్రహంలో కూర్చున్నారు.1925లో సెప్టెంబరు 27వ తేదీన రాష్ట్రీయ స్వయం సేవక సంఘం హెగ్డే వార్ మొదటి,స్వయంచాలకుడుగా ఏర్పడింది. ఆయన ఎవరు హిందువు? అనే గ్రంథాన్ని రచించాడు.హెగ్డే వార్ రాజకీయ గురువు బిఎస్ మూంజే. 1930-1931 లండన్ లో జరిగిన రెండు రౌండ్ టేబుల్ సమావేశాల్లో బి ఎస్ మూంజే పాల్గొని, ఇటలీ వెళ్లి నియంత ముస్సోలిని కలిసి ఫాసిస్టు తరహా పద్ధతులను అధ్యయనం చేసి వచ్చాడు. 1935 బోన్సాలోను, 1937 నాసిక్ లోను ఫాసిస్టు తరహా ఆర్ఎస్ఎస్ పారా మిలిటరీ సైనిక స్కూల్లను ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ఎస్ రెండవ స్వయంచాలకుడు గోల్వాల్కర్ బంచ్ ఆఫ్ థాట్స్ అనే గ్రంథాన్ని రచించాడు.ఈనాడు ఆర్ఎస్ఎస్ కి ప్రపంచంలోని 150 దేశాల్లో శాఖలు ఉన్నాయి. జాతీయోద్యమంలో ఎటువంటి పాత్ర లేనటువంటి బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు లొంగుబాటు ఉత్తరాలు రాసినటువంటి ఆర్ఎస్ఎస్ నేతలు మహాత్మా గాంధీని చంపటానికి కుట్ర పన్నారు. అంబేద్కర్ చే రాయబడ్డ భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన వారిలో ముఖ్యుడు వినాయక దామోదర సావర్కార్. వాజ్ పాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దామోదర సావర్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ లో పెట్టారు. భారత రాజ్యాంగ ప్రవేశకలో చెప్పినట్లుగా భారతదేశం సార్వభౌమ, లౌకిక, సామ్యవాద గణతంత్ర , ప్రజాతంత్ర స్ఫూర్తికి ఆర్ఎస్ఎస్/ భాజపా వ్యతిరేకం. గాంధీజీ కలలు కన్న మతసామరస్యానికి ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం. ఎన్పీఆర్, ఎన్ ఆర్ సి, సి ఏఏ, చట్టాలు కానీ, ఆర్టికల్స్ 370,36ఎ రద్దు కానీ ఫాసిస్టు తరహా , క్రోని క్యాపిటల్ లిస్ట్ పాలనలో భాగమే.1948 జనవరి 30వ తేదీన బిర్లా మందిరంలో ప్రార్థనకు బయలుదేరిన మహాత్మా గాంధీని హిందూ మతోన్మాద ఆర్ఎస్ఎస్ కార్యకర్త నాథూరాం గాడ్సే రివాల్వర్ తో కాల్చి చంపాడు. హే రామ్ అంటూ జాతిపిత నేలకొరిగాడు. జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన ఆర్ఎస్ఎస్ వారసులు నేడు భారతదేశాన్ని పరిపాలిస్తున్నారు. భారత రాజ్యాంగ స్వభావాన్ని మార్చివేసి మనుస్మృతిని రాజ్యాంగంగా మార్చాలని వ్యవసాయ,కార్మిక, మానవ హక్కులను హరించివేసే అనేక నల్ల చట్టాలను తీసుకువస్తూ, మైనార్టీలను దళితులను గిరిజనులనుహరిజనులను మహిళలను అమానుషంగా అణిచిద

# ఇద్దరు యుగపురుషుల జయంతి

కామారెడ్డి అక్టోబర్ 1(ప్రజాజ్యోతి కామారెడ్డి రూరల్)
నేడు ఒకరు జాతిపిత మరొకరు అత్యంత సాదారణ జీవి తం గడిపిన శాస్త్రి జయంతులు ఈ రోజు గాంధీ మరియు శాస్త్రి జయంతి.ఆలోచనలు,ఆదర్శాలు ప్రపంచానికి దిక్సూచి. నేటిభారతదేశంలో కొంతమేర ఆయన స్థాయిని తగ్గించిన ప్ర పంచ%శీ%మెచ్చినఆదర్శజీవి .ఒక్కరోజు గాంధీజీ గా బతుకడం మనకు సాధ్యమవుతుందా? ఆయన జీవితమే ఒక అనుభ వసారమై ఎక్స్పరిమెంట్ విత్ ట్రూత్ అనే గ్రంథంలో ఈభూమి పైనడియా డిన దేవుడు. అత డు భూమిపై అవతరించిన11 అవతారం గా కూడా పేర్కొం టారు ఈరోజు ఆయన జన్మది నాన్నిజరుపుకుంటారు.గాంధీజీని మనం ముద్దుగా,బాపూజీ, గాంధీతాత అని పిలుచుకుం టాం. మహాత్మాగాంధీ ఆలోచ నలు ఆయన రాసిన పుస్తకా లు ప్రజల జీవితాలపై గొప్ప ప్రభావాన్ని చూపుతాయి. నేటి యువత నేర్చుకోవాల్సిన కొన్ని విషయాలు మనం ఇప్పు డు గమనిద్దాం.” అహింసో పరమో ధర్మాన్ని” ఆదర్శంగా తీసుకు న్న గాంధీజీ హింస దేనికి సమా ధానం కాదన్నారు. కానీ నేటి పిల్లలకు చిన్న చిన్న విషయా ల్లో కోపంవస్తుంది.అటు వంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు గాం ధీజీ చెప్పినబాటలోనడిస్తేవ్యక్తి గతంగాను, అది మిమ్మల్నిఉన్నస్థానంలంలోనిలుపుతుంది.మీకుఎదురయ్యేసమస్యనుశాంతియుతంగా పరిష్కరించమనిపిల్లలకుసూచించండి.రక్తం రాల్చనీయకుండా శాంతి మార్గంలో స్వతంత్ర ఉద్యమా న్నిముందుకునడిపాడు.సహనంతోనే బ్రిటిష్ సంకెళ్లు తెంచి భారత జాతికి స్వేచ్ఛ వాయువులుప్రసాదించారు.సకలజనులహృదయాల్లోమహాత్ముడయ్యారు.అహింసతో మహాత్ముడుఅనుసరించినదారిమనకు,మనదేశానికికాదు,ప్రపంచానికి ఆదర్శం .గాంధీ జీవితం అంతా ఒక పాఠం వంటిది ఆయన ఆదర్శా ల్లో కొన్నిటిని పాటించినా అవి వ్యక్తులకు మెరుగైన జీవనశైలిని బంగారు భవిష్యత్తును అందించ డంలో తోడ్పడతాయి. బాపు నేర్పిన విలువలు పాటిస్తే ఏవ్యక్తి అ యినా



అది మహెూన్నత స్థా నంలో నిలుపుతాయి. గాంధీ పేరు నోబెల్ శాంతి పురస్కారం కోసం ఐదు సార్లు నామినేట్ చేశారు. కానీ ఆయనకు నోబె ల్ దక్కలేదు. దీంతో గాంధీ శాం తి బహుమతి పేరిట అవా ర్డు లు ఇవ్వడాన్ని భారత్ ప్రారంభించింది.1959లో తమిళనాడులోని మదురైలో గాంధీ మెమోరి యల్ మ్యూజి యంనుఏర్పాటుచేశారు.ఆయన వస్త్రాలకు రక్త పు మరకలు అంటుకున్నాయి. ఆ వస్త్రం ఇ ప్పటికీ మ్యూజి యంలోఉంది. గాంధీజీ భారత్ తిరిగి వచ్చాక తొలిసారి చంపరన్ సత్యాగ్రహంలో పాల్గొన్నారు .నీలిమందు

> **మీకుఎదురయ్యేసమస్యనుశాంతియుతంగాపరిష్కరించమనిపిల్లలకుసూచించండి.రక్తం రాల్చనీయకుండా శాంతి మార్గంలో స్వతంత్ర ఉద్యమాన్నిముందుకునడిపాడు.సహనంతోనే బ్రిటిష్ సంకెళ్లు తెంచి భారత జాతికి స్వేచ్ఛ వాయువులుప్రసాదించారు.**

రైతుల తరపున ఆయన పోరాడారు.ఆసమయంలోనే రైతు లు ఆయన్ని మహాత్మా అనిసంబోధించారు.స్వతంత్రపోరాటానికిముందేమహిళాహక్కులకోసంగాంధీపోరాడారు.అంటరానితనంనిర్మూలనకోసం మతాల కచ్చితంగా అన్ని వర్గాల వారిని సమంగా చూడాలని పిలుపునిచ్చారు గాంధీజీ నిరాహార దీక్ష చేస్తుండగా ఆ యన ఫోటోలు తీయడానికి బ్రిటిష్ ప్రభుత్వం అనుమతించేదికాదు.ఆయనఫోటోలుబయటకువెళ్తేస్వతంత్రపోరాటంతీవ్రతరమవుతుందని భయం. గాంధీజీ ఐదేళ్ల పాటు గింజలు , నట్లు మాత్ర మేతిన్నారు.కానీఆరోగ్యసమస్యలురావడంతోశాఖ ఆహారం తీసుకోవడం ప్రారంభించారు. ఆహారంవిషయంలో గాంధీజీ దశాబ్దాల పాటు ప్ర యోగాలు చేశారు.ది మోరల్ బేసిస్ ఆఫ్ వెజిటేరియనిజంపేరిటపుస్తకాన్నిరాశారు.పాలఉత్పత్తులను మానేయా లలని గాంధీజీ భావించారు కానీ ఆరోగ్యం దెబ్బతినడంతో తన నిర్ణయా న్నిమార్చుకున్నా రు.తర్వాత మేక పాలు తాగడం ప్రారంభిం చారు. తాజా మేక పాలకోసం కొన్నిసందర్భా ల్లో ప్రయాణా ల్లోనూ ఆయన వెంట మేకను తీసుకెళ్లి వారు. గాంధీజీని విమర్శించడంతేలిక అనుస రించడంఅత్యంతకష్టం.ఇక శాస్త్రి అత్యంత పేదరికం లో బతికి నీతినిజాయితిలకు మారుపేరుగాబతికారు.తస్కెం ట్ ఒప్పంద సమయం లో మర ణించారు.ఈ రోజుల్లో సర్పంచ్ లు పెద్ద పెద్ద కార్లల్లో తిరుగుతే సంతఇల్లుకూడాలేనిజీవితంశాస్త్రిగడిపారు.ఆదర్శానికినిలు వెత్తు నిదర్శనం లాలబహుదర్ శాస్త్రిజీవితంఆదర్శం.జైజవాన్ జై కిసాన్ అని నినందించి వా టి ప్రాధాన్యతను నొక్కి వక్కా ణించిన మహనీయుడు.

**ఉమాశేషారావు వైద్య**
**లెక్చరర్ కామారెడ్డి**